మహిళా సంరక్షణ కార్యదర్శుల జాబ్‌చార్ట్‌పై త్వరలో నిర్ణయం

- హోంమంత్రి అనిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాల్లోని మహిళా సంరక్షణ కార్యదర్శుల జాబ్‌చార్ట్ విషయం అందరితో సమగ్రంగా చర్చించి వారిని ఎలా ఉపయోగించుకోవాలా అనే అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శాసనసభలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో టిడిపి ఎమ్మెల్యేలు కూన రవికుమార్, మిరియాల శిరీషదేవి, రెడ్డప్పగారి మాధవి, నెలవల విజయశ్రీ.. గ్రామ, వార్డు సచివాలయాల్లో మహిళా సంరక్షణ కార్యదర్శుల జాబ్ చార్ట్ గురించి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. జిఎంఎస్‌కెల జాబ్‌చార్ట్ ప్రకారం పోలీస్, మహిళా, శిశుసంక్షేమం, పంచాయతీరాజ్, మున్సిపల్ పరిపాలన, అంగన్‌వాడీలతో పాటు వారు అనేక శాఖలతో పనిచేస్తారని హోంమంత్రి సభకు వివరించారు. ఫలితంగా వారి విధులు, సర్వీసు అంశాలు సమగ్ర నియంత్రణపై గందరగోళం ఏర్పడుతున్న మాట నిజమేనన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరారెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

వైసిపి సోషల్ మీడియా కార్యకర్త రాజశేఖర్‌రెడ్డి అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర హోం మంత్రి అనితపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వైసిపి సోషల్ మీడియా కార్యకర్త రాజశేఖర్‌రెడ్డిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పల్నాడు జిల్లా నకిరేకల్లుకు చెందిన ఆయనను గుంటూరులోని మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. అసభ్యకర పోస్టులపై ఏలూరు జిల్లా నూజివీడులో కేసు నమోదైంది. గత కొన్ని రోజులుగా రాజశేఖర్ రెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇటీవల జిల్లా జైలులో ఉన్న వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలను అంబటి రాంబాబు పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజశేఖర్ తమ ఇంట్లోనే ఉన్నాడని, సంబంధిత ఆధారాలు ఉంటే అరెస్ట్ చేసుకోవచ్చని తెలిపారు. దీంతో నూజివీడు పోలీసులు గుంటూరులోని అంబటి ఇంటికి వెళ్లి రాజశేఖర్‌ను అరెస్ట్ చేశారు.

ఎస్‌హెచ్‌ఆర్‌సి ఛైర్మన్, మెంబర్ల భర్తీపై కౌంటర్ వేయండి

- రాష్ట్రానికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్, మెంబర్స్ నియామకాలు చేసే విషయంలో ప్రభుత్వం కౌంటర్ వేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిఎడి కార్యదర్శికి నోటీసులిచ్చింది. ఆరు వారాలకు విచారణను వాయిదా వేస్తున్నట్లు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది. కమిషన్‌కు ఛైర్మన్, ఇతర సభ్యుల నియామకం చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందంటూ న్యాయవాది తాండవ యోగేష్ పిల్ దాఖలు చేశారు. గత 8 నెలలుగా కమిషన్‌కు ఛైర్మన్/సభ్యులు లేరని ఆయన చెప్పారు. ఖాళీల భర్తీకి మార్చి 15న నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ చర్యలు లేవన్నారు. తిరిగి కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వానికి సలహా ఇచ్చినట్లు ఎజి దమ్మాలపాటి శ్రీనివాస్ చెప్పారు.

వోల్వో బస్సులకు శిక్షణ పొందిన డ్రైవర్లే

- హైకోర్టు ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి

వోల్వో, ఇతర అత్యాధునిక బస్సులను నిర్దిష్ట ప్రమాణాలతో శిక్షణ పొందిన డ్రైవర్లే నడపాలని హైకోర్టు తేల్చి చెప్పింది. ఈ మేరకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్‌టిసి) ఎమ్‌డికి ఆదేశాలు జారీ చేసింది. తగిన శిక్షణ లేని డ్రైవర్లకు వోల్వో, అత్యాధునిక బస్సులను నడిపే బాధ్యతలను అప్పగించరాదని స్పష్టం చేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వోల్వో, ఇతర అత్యాధునిక బస్సులను శిక్షణ పొందిన డ్రైవర్లే నడిపేలా ఉత్తర్వులివ్వాలంటూ ప్రకాశం జిల్లా, పేర్నమిట్టకు చెందిన మేడికొండ జార్జ్ పిల్ దాఖలు చేశారు. గతంలో ఆదేశించిన మేరకు విచారణకు ఆర్‌టిసి ఎమ్‌డిగా వ్యవహరిస్తున్న ద్వారకా తిరుమలరావు ఆన్‌లైన్‌లో హాజరయ్యారు. శిక్షణ లేని డ్రైవర్ వల్ల విజయవాడ బస్టాండ్‌లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని న్యాయవాది తాండవ యోగేష్ చెప్పారు. విమానం నడిపే పైలెట్ మిరాజ్, ఎఫ్ 16 వంటి యుద్ధ విమానాలను నడిపితే ఎలా ఉంటుందో వోల్వో బస్సుల విషయంలోనూ అంతే కదా? అని హైకోర్టు ప్రశ్నించింది. ఆర్‌టిసి తరపున న్యాయవాది సాల్మాన్ రాజ్ వాదిస్తూ, 107 ఆర్‌టిసి వోల్వో బస్సులున్నాయని, 321 మంది డ్రైవర్లు అవసరం ఉండగా, ప్రస్తుతం 471 మంది శిక్షణ పొందిన డ్రైవర్లు ఉన్నారని చెప్పారు. తాజా ఉత్తర్వుల నేపథ్యంలో పిల్‌పై తదుపరి విచారణ అవసరం లేదన్న హైకోర్టు విచారణను ముగిస్తున్నట్లు ప్రకటించింది.

1998 డిఎస్‌సి అభ్యర్థులకు న్యాయం

- త్వరలో నోటిఫికేషన్
- వచ్చే ఏడాదికి ఉపాధ్యాయ పోస్టుల భర్తీ : మంత్రి లోకేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



1998 డిఎస్‌సికి సంబంధించి పెండింగ్‌లో 595 పోస్టులున్నాయని, సభ్యులు ఇంకా ఎక్కువ మందిని భర్తీ చేయాల్సి ఉందని చెబుతున్న నేపథ్యంలో మరోసారి పరిశీలించి వారికి న్యాయం చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. డిఎస్‌సికి సంబంధించి పెండింగ్‌లో 4,534 పోస్టులుండగా, అందులో 3,939 పోస్టులు భర్తీ అయ్యాయన్నారు. క్వాలిఫైడ్ అభ్యర్థులు ప్రజావేదికలో తనను కూడా కలిశారని లోకేష్ తెలిపారు. 1998 డిఎస్‌సి క్వాలిఫైడ్ అభ్యర్థులకు పోస్టింగ్స్ విషయంపై బిజెపి శాసనసభా పక్ష నాయకుడు విష్ణుకుమార్‌రాజు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఎంటిఎస్ కింద నియమించిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎటువంటి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఉండవని, వారికి 60 ఏళ్ల రిటైర్‌మెంట్ విషయంపై సిఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్న సమయంలో 11 డిఎస్‌సిలు నిర్వహించి 1.5 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేశామని, అందులో 9 డిఎస్‌సిలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు హయాంలోనే వేశామన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం మెగా డిఎస్‌సి ఫైల్‌పైనే పెట్టారన్నారు. గతంలో డిఎస్‌సిపై పడిన లీగల్ కేసులను స్టడీచేసి లీగల్ లిటిగేషన్ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి లోకేష్ సభకు తెలిపారు. త్వరలో బెస్ట్ డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వడంతోపాటు వచ్చే ఏడాదికి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులన్నీ భర్తీ చేస్తామని పేర్కొన్నారు.

రెండేళ్లలో ట్రైబల్ యూనివర్సిటీ పూర్తి

2019లో నిర్ణయించిన స్థలంలోనే వచ్చే రెండేళ్లలో సెంట్రల్ ట్రైబల్ వర్సిటీ పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ట్రైబల్ వర్సిటీ స్థలం మార్చి ఐదేళ్లు పనులు ముందుకు సాగకుండా జాప్యం చేశారన్నారు. విభజన చట్టం ప్రకారం పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలపై విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిచ్చారు. 2014-19 మధ్య సిఎం చంద్రబాబు అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యమిచ్చారని, ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన సెక్టార్ వైజ్ ఫోకస్ పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. విభజన చట్టంలో రాష్ట్రానికి కేటాయించిన విద్యాసంస్థలను కూడా వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారని సభ దృష్టికి తీసుకొచ్చారు. గతంలోనే ట్రిపుల్ ఐటిలకు భూములు కేటాయించారన్నారు. ఆయా విద్యా సంస్థలకు పెండింగ్‌లో ఉన్న రోడ్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

నెల్లూరు, ప్రకాశంలో భారీ వర్షాలు

- జలమయమైన రహదారులు
- తిరుమలలో విరిగిపడిన చెట్లు, కొండచరియలు

ప్రజాశక్తి-యంత్రాంగం



ప్రకాశం జిల్లా చీరాలలో వర్షపునీటిలో ప్రయాణిస్తున్న వాహనాలు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ప్రకాశం, బాపట్ల, కృష్ణా, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని పలుచోట్ల బుధవారం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా సముద్ర తీరం వెంబడి ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో వాన పడింది. కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై వాన నీరు నిలిచిపోయింది. రాకపోకలకు జనం ఇక్కట్లు ఎదుర్కొన్నారు. కృష్ణా జిల్లాల్లో కోత కోసిన వరి ధాన్యం తడిచిపోయింది. ప్రకాశం జిల్లా శింగరాయకొండలో అత్యధికంగా 70.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. సముద్రంలో అలల తీవ్రత కారణంగా మత్స్యకారులు వేటను నిలిపేశారు. సోమరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని టిడిపి నగర్ అప్పాపురంలో వర్షానికి గిరిజనుల ఇళ్లల్లోకి నీరు చేరింది. చీరాలలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దండుబాట రోడ్డులోని లోతట్టు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇళ్ల చుట్టూ వర్షపు నీరు చేరి అక్కడ చెరువులను తలపించాయి. సుమారు రెండు గంటలపాటు వర్షం ఏకధాటిగా కురవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో కురిసిన భారీ వర్షానికి కోత కోసిన వరి ధాన్యం తడిచిపోయాయి. కొంతమంది రైతులు పరదాలతో ధాన్య బస్తాలపై కప్పి జాగ్రత్త పడ్డారు. వేమవరం ప్రధాన రహదారిపై వడ్ల రాశులు, సంచులతో నింపిన ధాన్యం బస్తాలు వర్షానికి తడిచిపోయాయి. దీంతో, రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరులో భారీ వర్షం కురిసింది. నగరంలోని ఎన్‌టిఆర్ నగర్, జనార్దన్‌రెడ్డి కాలనీ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. అండర్ బ్రిడ్జిల కింద నీరు చేరింది. ప్రధాన రహదారులపై మోకాళ్ల లోతు వర్షపు నీరు ప్రవహిస్తుడడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వాతావరణం మేఘావృతమై, చిరుజల్లులు పడుతున్నాయి. తిరుమల కొండపై భక్తులు చలికి ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం వేకువజామున కురిసిన వర్షానికి తిరుమల రెండవ ఘాట్ రోడ్లో కొండ రాళ్లు, చెట్లు విరిగిపడ్డాయి. రోడ్డుకు అడ్డంగా విరిగి పడిన రాళ్లను టిటిడి ఫారెస్ట్, విజిలెన్స్ సిబ్బంది తొలగించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఘాట్ రోడ్డులో యాత్రికుల భక్తులు టిటిడి సూచనలు పాటించాలని అధికారులు కోరుతున్నారు.

రెండు గంటలు.. 53 ప్రశ్నలు

- మాజీ మంత్రి 'కాకాణి'ని విచారించిన పోలీసులు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి



సెషన్ వద్ద మాట్లాడుతున్న కాకాణి

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరు జిల్లా ముత్తుకూరు పోలీసులు సుమారు రెండు గంటలపాటు విచారించారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెడుతున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదైంది. కాకాణిని బుధవారం 11.50 నిమిషాల నుంచి మధ్యాహ్నం 2.10 వరకు పోలీసులు విచారించారు. సుమారు 53 ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టినట్లు సమాచారం. సిఐ నాయక్ విచారణలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో కాకాణి మాట్లాడుతూ.. 'క్యాష్ కొట్టు..షాపు పట్టు' అనే పోస్టును పెట్టానని, ఇందులో వాస్తవం ఉందని పోస్టు పెట్టానని తెలిపారు. సోమిరెడ్డి అవినీతిని భయటపెడుతూనే ఉంటానని, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఉడత బెదిరింపులకు బెదరబోమని, అందరి రికార్డులు తయారు చేస్తున్నామని చెప్పారు. అంతకుముందు స్టేషన్ వద్దకు భారీగా వైసిపి నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. కార్యకర్తలను స్టేషన్ బయటే పోలీసులు నిలిపివేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

అతిసారా మృతులకు ఎక్స్‌గ్రేషియా లేదా?

- ఇప్పుడు కొత్తగా అడుగుతున్నారేంటి?
- మండలిలో మంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డయేరియా (అతిసారా) వ్యాధితో మృతిచెందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇస్తుందా? అని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు శాసనమండలిలో వైసిపి సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల విజయనగరం జిల్లాలో చాలా మంది ప్రజలు మరణించిన విషయం వాస్తవమేనా? అని వైసిపి సభ్యులు పెనుమత్స వరాహ వెంకట సూర్యనారాయణరాజు, వరుదు కళ్యాణి, మొండితోక అరుణ్‌కుమార్.. వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నోత్తరాల సమయంలో బుధవారం కోరారు. ఈ సందర్భంగా మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, సభ్యులు పెనుమత్స, వరుదు కళ్యాణి, తుమాటి మాధవరావు, పండుల రవీంద్రబాబు మాట్లాడారు. డయేరియా మృతులపై ప్రభుత్వం ఒక్కోసారి ఒక్కోలా లెక్కలు చెబుతుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. గుర్ల మండలంలో ఒక్కరే అని అధికారులు చెబుతున్నారని, ముఖ్యమంత్రి సమీక్ష చేసిన సందర్భంలో 8 మంది అని చెప్పారని వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి తన పర్యటనలో 10 మంది అని చెప్పారని, ఇప్పుడు నలుగురు మాత్రమే అని చెబుతున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున కూడా ఎక్స్‌గ్రేషియా కూడా ప్రకటిస్తామని జిల్లా సమీక్షా సమావేశంలో పవన్‌కల్యాణ్ ప్రకటించారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన సంఘటన వల్ల ప్రజలు మరణించారని, వీరికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అతిసారా కేసుల్లో ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇచ్చిన దాఖలాలు లేవని, అలాంటి వెసులుబాటు కూడా లేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గంలో 2021లో డయేరియాతో ముగ్గురు మరణించారని, అప్పుడు కూడా ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పుడే ప్రభుత్వం ఏర్పడిందా? గతంలో ప్రభుత్వాలు లేవా? డయేరియాతో చనిపోయిన వారికి గత ఐదేళ్లలో ఎవరికైనా ఒక్కపైసా ఇచ్చారా? అలాంటి వెసులుబాటు ఉందా? ఉంటే ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తాం, పత్రికల్లో వస్తే ఎక్స్‌గ్రేషియా ఇస్తారా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంత్రి సత్యకుమార్‌పై వైసిపి ఆగ్రహం

మంత్రి సత్యకుమార్ యాదవ్‌పై వైసిపి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డయేరియా అంశంపై మంత్రి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో మరుగుదొడ్లు నిర్మించలేదని, ప్రధాన మంత్రి జల్‌జీవన్ పథకాన్ని ఉపయోగించలేదని, ప్రజల ప్రాణాలను గాలికి వదిలేశామని బొత్స సత్యనారాయణను ఉద్దేశించి అన్నారు. మేధోసంపత్తి కలిగిన వారు మండలిలో ఉంటారని తనకు ఇప్పుడే తెలిసిందని పండుల రవీంద్రబాబును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మంత్రి స్పందనపై బొత్స మాట్లాడుతూ.. మంత్రి సమాధానం వ్యక్తిగతంగా, వ్యంగ్యంగా మాట్లాడటం ఆక్షేపణీయమని అన్నారు. 2004 నుంచే ప్రతి ఇంటికీ నీరు ఇచ్చారని, ఇది తెలియకుండా మాట్లాడుతున్నారని చెప్పారు. తాను దారిన పోయే దానయ్యకు సమాధానం చెప్పడం లేదని, అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పానని మంత్రి అన్నారు. మండలి ఛైర్మన్ కె మోషేను రాజు ఈ ప్రశ్నను ముగించి మరో ప్రశ్నపై చర్చకు వెళ్తుండగా.. వైసిపి సభ్యులు డయేరియాపై తమకు సరైన సమాధానం రాలేదని అన్నారు. దీనిపై సమాధానం చెప్పాలని ఛైర్మన్ పోడియం ముందుకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాని కారణంగా తాము వాకౌట్ చేస్తున్నట్లు బొత్స పేర్కొన్నారు.

'ప్రజాపోరు'ను విజయవంతం చేయండి

- నేడు కలెక్టరేట్లు, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా
- ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, కరపత్రాలు పంచుతూ సాగిన యాత్ర

ప్రజాశక్తి - యంత్రాంగం



విజయవాడ 63వ డివిజన్‌లో ప్రజాపోరు ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల ఎనిమిది నుంచి ప్రారంభమైన ప్రజాపోరులో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను నాయకులు తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. సమస్యల పరిష్కారం కోసం గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్లు, మండల తహశీల్దార్ కార్యాలయాల వద్ద చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

అధిక ధరలు అరికట్టాలని, స్మార్ట్ మీటర్లు వద్దని, పెట్రోలు, డీజిల్ ధరలు నియంత్రించాలని, చౌక డిపోల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తు ధరలు ఇవ్వాలని, విజయవాడ వరద బాధితులకు సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ విజయవాడ 63వ డివిజన్ సుందరయ్య నగర్‌లో ప్రజాపోరు నిర్వహించారు. కంచికచర్లలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని, పట్నంలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగుపారుదల లేక ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఈ సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. పెదనందిపాడు మండలంలో ఉప్పలపాడు, మిట్టపాలెంలో, పల్నాడు జిల్లా ముప్పాళ్లలో కరపత్రాలు పంపిణీ చేశారు.

విశాఖ జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యాన రామ్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. పిఠాపురం కాలనీ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. 45వ వార్డు ఎఎస్‌ఆర్ నగర్ సచివాలయం వద్ద నిరసన తెలిపారు. డివైఎఫ్ఐ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీలో గిరిజనులు నిరసన చేపట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. నెల్లూరు జిల్లా లింగసముద్రం, ఆత్మకూరు, కావలి, ఉదయగిరి, అనంతపురం నగరంతో పాటు శింగనమల, ఆత్మకూరు మండలాల్లో నాయకులు ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ప్రజలపై ప్రభుత్వాలు వేస్తున్న భారాలను తెలియజేశారు. కర్నూలు నగరంలోని 35వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి, 14న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు, బండి ఆత్మకూరు మండల కేంద్రాల్లో ప్రచారం నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం అరిణాం అక్కివలస కూడలి వద్ద, టెక్కలి, వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లిలో పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ కాకినాడ జిల్లా పెద్దాపురం, యు.కొత్తపల్లి మండలాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు.

స్వాట్‌ను ఉపసంహరించండి

- కార్మికుల భద్రతా టీములు ఏర్పాటు చేయండి
- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పారిశ్రామిక ప్రాంతాల్లో స్వాట్ టీములను ఉపసంహరించుకుని కార్మికులకు కనీస వేతనాలు, భద్రతా టీములు ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండు చేశారు. అనకాపల్లి జిల్లా పారిశ్రామికవాడలో కార్మిక ఆందోళనలు అణచడానికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చిన పోలీసు టీములను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వడంపై శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాద చర్యలు నిరోధించేందుకు ఉపయోగించే స్వాట్ టీములను కార్మికులపై ప్రయోగించడం దారుణమని తెలిపారు. నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నా కనీస వేతనాలు అమలు జరపకుండా రక్త మాంసాలు పీలుస్తూ, దోపిడీకి గురవుతున్న కార్మికులను అణచాలని చూడటం దారుణమని తెలిపారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్లను సంతృప్తి పరచడానికి పోలీసులను వినియోగించడం సహించరాని విషయమని పేర్కొన్నారు. తక్షణం స్వాట్ టీములను ఉపసంహరించుకుని కనీస వేతనాలు భద్రత అమలుకు టీములను ఏర్పాటు చేయాలని కోరారు.


స్వాట్‌ను విరమించుకోవాలి : సిఐటియు

అనకాపల్లి జిల్లాలో స్వాట్ పేరుతో ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసి కార్మిక ఆందోళనలపై చర్యలు తీసుకోవాలనే తెలుగుదేశం కూటమి ప్రభుత్వ ఆలోచనలను విరమించుకోవాలని సిఐటియు రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు ప్రకటన విడుదల చేశారు. అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో ఆందోళనకారులను అదుపు చేసేందుకు ఉద్దేశించిన స్వాట్‌ను రద్దు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చెబుతున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం కేవలం పెట్టుబడిదారుల కోసం ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెస్తోందని పేర్కొన్నారు. యాజమాన్యం కనీస వేతనాలు అమలు చేయకపోవడం, పరిశ్రమల్లో రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్మికుల సంక్షేమం కాకుండా కేవలం యాజమాన్య సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని విమర్శించారు. కార్మికులు వారి హక్కులు, మనుగడ, ప్రాణాల కోసం ఆందోళనలు నిర్వహిస్తున్నారని, ఆ ఆందోళనలను అణచడానికి స్వాట్ ఏర్పాటు చేయడాన్ని వారు ఖండించారు. ఈ ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

స్టీల్‌ప్లాంట్‌ను ఐక్యంగా కాపాడుకుందాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)



విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఐక్యంగా కాపాడుకుందామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, కెఎస్ఎన్.రావు పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి 1371వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో ఎఐటియుసికి చెందిన వివిధ విభాగాల కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్‌ను అన్ని విధాలా నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోన్న కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. రూ.లక్షల కోట్ల విలువ చేసే భూములను కారు చౌకగా ప్రయివేటుపరం చేయడానికి స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల వైపు నెడుతున్నారని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదల చేసి ముడిసరుకులు కేటాయిస్తే కార్మికుల సమిష్టి కృషితో లాభాల్లో నడవటం ఖాయమని తెలిపారు.

భారత ప్రభుత్వం
రోడ్లు, రవాణా మరియు హైవేల మంత్రిత్వ శాఖ

నోటిఫికేషన్
న్యూ ఢిల్లీ తేదీ 05.11.2024

S.Oనం. 4802 (E) - జాతీయ రహదారుల చట్టం - 1956 (1956లోని 48) (ఇటుపై చట్టం అని పేర్కొనబడుతుంది)లోని సెక్షన్-3అలో భాగమైన సబ్-సెక్షన్ (1) ద్వారా ప్రదానం చేయబడిన అధికారాలకు అనుగుణంగా, ప్రజా ప్రయోజనం కోసం క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న భూమి అవసరం అని కేంద్ర ప్రభుత్వం సంతృప్తి చెందిన నేపథ్యంలో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో NH-71 నిర్మాణం (విస్తరణ/నాలుగు-లైన్లు నిర్మాణం మొదలైనవి), నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు కార్యకలాపాల కోసం 97.100 కి.మీ. నుండి 114.500 కి.మీ వరకు విస్తరించిన భూమిని స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశాన్ని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇక్కడన పేర్కొన్న భూమి మీద ఆసక్తి కలిగిన ఎవరైనా, అధికారిక గెజిట్లో ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజుల లోపు, ఈ చట్టంలోని సెక్షన్ 3ఇలో భాగమైన సబ్-సెక్షన్ (1) క్రింద పేర్కొన్న ప్రయోజనం కోసం సదరు భూమి ఉపయోగించడాన్ని వ్యతిరేకించవచ్చు.

అలాంటి ప్రతి అభ్యంతరం గురించి సమర్థాధికారానికి, అంటే, జాయింట్ కలెక్టర్, తిరుపతి వారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలి మరియు సంబంధిత కారణాలు నిర్దేశించాలి మరియు అభ్యంతరం తెలియజేసిన వ్యక్తి వ్యక్తిగతంగా లేదా న్యాయవాదుల ద్వారా తన వాదన వినిపించే అవకాశం సమర్థాధికారం అందిస్తుంది. అలాంటి అభ్యంతరాలన్నీ విన్న తర్వాత మరియు సంబంధిత అభ్యంతరాల మీద తదుపరి విచారణ నిర్వహించిన తర్వాత, సమర్థాధికారం అవసరం అని భావించిన పక్షంలో, ఆర్డర్ ద్వారా, ఆ అభ్యంతరాలు అనుమతించడం లేదా అనుమతించకపోవడం చేస్తుంది;

పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 3ఇలో భాగమైన సబ్-సెక్షన్ (2) క్రింద సమర్థాధికారం ద్వారా వెలువడే ఏదైనా ఆదేశం అంతిమంగా ఉంటుంది;

ఈ నోటిఫికేషన్ క్రింద కవర్ చేయబడిన భూములకు సంబంధించిన ల్యాండ్ ప్లాన్‌లు మరియు ఇతర వివరాలు అందుబాటులో ఉన్నాయి మరియు ఆసక్తి కలిగిన వ్యక్తులు పైన పేర్కొన్న సమర్థాధికారం చిరునామాలో ఆ వివరాలు తనిఖీ చేయవచ్చు.

షెడ్యూల్

NH-71లో 97.100 కి.మీ నుండి 114.500 కి.మీ వరకు సేకరణ కోసం ఎంచుకున్న నిర్మాణాలతో మరియు నిర్మాణాలేవీ లేకుండా ఉన్న ఈ భూమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో భాగమైన 1.తూకివాక్కం, 2. సి.మల్లవరం 3. అవిలాల మరియు 4. వేదాంతపురం అనే గ్రామాల్లో విస్తరించి ఉంది.

District : Tirupati [F.No. NHAI/HAM/11018/35/2024/PIU.Chennai-2/Package-2/3A
https://egazette.gov.in
Publication date: 05.11.2024
https://bhoomirashi.gov.in/auth/revamp/showFileCA.cashtml?notification_id=64911&file_id=37658

BUILDING A NATION, NOT JUST ROADS

VSF PROJECTS LIMITED

CIN : L05005AP1992PLC014326
Regd Off: Anakalapatur Village, Chillakur Mandal, Tirupati District, AP - 524412

Extract of Un Audited Financial Results for the Half Year and Quarter Ended 30.09.2024

(₹ in lakhs)

S. No.	Particulars	Quarter Ended 30.09.2024 Un-Audited	Quarter Ended 30.06.2024 Un-Audited	Quarter Ended 30.09.2023 Un-Audited	Half Year Ended 30.09.2024 Un-Audited	Year Ended 31.03.2024 Audited
1	Total income	0.26	0.00	0.00	0.26	25.56
2	Net Profit (before Tax, Exceptional and/or Extraordinary items)	33.63	15.72	18.47	49.35	40.93
3	Net Profit before tax (after Exceptional and/or Extraordinary items)	(33.37)	(15.72)	(18.47)	(49.09)	3,534.63
4	Exceptional Item	-	-	-	-	3,550.00
5	Net Profit after tax (after Exceptional and/or Extraordinary items)	(34.65)	(14.77)	(20.58)	(49.42)	3,534.52
6	Total Comprehensive Income [Comprising Profit after tax and Other Comprehensive Income (after tax)]	(34.65)	(14.77)	(20.58)	(49.42)	3,534.52
7	Paid up Equity Share Capital (₹ 10/- Per Equity Share)	1,150.93	657.67	657.67	657.67	586.90
8	Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year ended)	-	0.00	-	-	-
9	Earnings Per Share (of ₹ 10/- each) (Not Annualised):					
	a) Basic	(0.37)	(0.02)	(0.31)	(0.53)	(0.59)
	b) Diluted	(0.37)	(0.02)	(0.31)	(0.53)	(0.59)

The above Financial Results as recommended by the Audit Committee were considered and approved by the Board of Directors at their meeting held on 12th Nov 2024.

Note : The above is an extract of the detailed format of Quarterly Financial Results field with the Stock Exchange under Regulations 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on **www.bseindia.com**.

By and on behalf of the Board
for VSF Projects Limited
Sd/-
B N Murthy
Director
(DIN: 00073068)

Place: Hyderabad
Date: 12-11-2024